చెప్పిందే చేస్తాం.. చేసేదే చెప్తాం..

వైశ్య సంఘ భవనానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

మహిళా మండలి భవనాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

- ప్రతి కుటుంబానికీ ఇల్లు ఉండాలనేదే నా లక్ష్యం
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారం కోసం కాంగ్రెస్ ఎర
- మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు పిలుపు
- వర్నిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన సభాపతి

వర్ని, అక్టోబర్ 2: తాము చెప్పిందే చేస్తామని, చేసిందే చెప్తామని శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికీ ఇల్లు ఉండాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. వర్ని మండల కేంద్రంలోని ఎస్.ఎన్ పురంలో పలు అభివృద్ధి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. రూ.33కోట్లతో డబుల్ బెడ్రూం ఇండ్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, ప్రహరీ, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ దవాఖాన భవనం, మహిళా మండలి భవనాలను స్పీకర్ పోచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బస్సులో డీజిల్ పోయలేకపోతున్నదని విమర్శించారు. ఉచిత విద్యుత్ అని చెప్పి నాలుగు గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నదన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో తెలంగాణలోనూ ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నదన్నారు. కాంగ్రెస్ హయాంలో 24వేల ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనర్హులకే పాలాడిందని ఆరోపించారు. నియోజకవర్గంలో 11వేల ఇండ్లు మంజూరు చేశామని, అందులో 4వేల ఇండ్లను తామే నిర్మించి ఇచ్చామని, మిగతా7వేల ఇండ్లను సొంత స్థలాలు ఉన్న లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు వివరించారు. వర్ని మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకానికి 78 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 120 కామన్ ఫంక్షన్ హాళ్లను నిర్మించి నిరుపేదలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి, వర్ని జడ్పీటీసీ బర్దావల్ హరిదాస్, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు కరీం, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్, బీఆర్ఎస్ నాయకులు కల్లాలి గిరి, వెలగపూడి గోపాల్, సహకార సంఘం అధ్యక్షుడు నామాల సాయిబాబా, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

స్పీకర్ చేసిన అభివృద్ధిపై విద్యార్థినుల బుర్రకథ

వర్ని మండల కేంద్రంలో రూ.1.10కోట్లతో నిర్మించిన బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు రచన, సింధు, అక్షిత.. స్పీకర్ చేసిన అభివృద్ధి పనులపై బుర్రకథ ప్రదర్శించారు. విద్యార్థినుల ప్రదర్శనకు ముగ్ధుడైన స్పీకర్ వారికి రూ.10వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. హెచ్ఎం సాయిలు, బోధన సిబ్బందిని స్పీకర్ అభినందించారు.

ఏర్గట్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

- పనిచేసిన.. సతాతో అడుగుతున్న మరోసారి ఆశీర్వదించండి
- రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు
- ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, ముప్కాల్ మండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి వేముల

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న మంత్రి వేముల

ఏర్గట్ల/ కమ్మర్‌పల్లి/ముప్కాల్, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో పనిచేసిన.. సతాతో అడుగుతున్న.. తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. సీఎం మంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, ముప్కాల్ మండలాల్లో రూ.50కోట్లతో అభివృద్ధి పనులను మంత్రి వేముల సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కాళేశ్వరం నీటిని ఎస్సారెస్పీకి తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గంలో వెయ్యి కోట్ల నిధులతో రోడ్లను బాగు చేయించినట్లు మంత్రి తెలిపారు. కాంగ్రెస్ మోసపు హామీలను నమ్మొద్దని కోరారు. బీజేపీ ఎంపీ ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేశారని, ఐదేండ్లుగా మోసం చేసి మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి పసుపు బోర్డు అని మాయ మాటలు చెప్తున్నారన్నారు. ఐదేండ్లలో చేయని వారు ఇప్పుడు ఎన్నికల వేళ చేస్తామంటే రైతులు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రైతులు మళ్లీ మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతదని ఓ పార్టీ వాళ్లు చెబుతున్నారని, మోటార్లకు మీటర్లు పెడతామని మరో పార్టీ నేతలు అంటున్నారన్నారు. 60ఏండ్లు పాలించిన ప్రతిపక్ష పార్టీలు రూ.2వేల పింఛన్ ఎందుకివ్వలేదని, ఇప్పుడు ఇస్తామంటున్నారంటే వారికి పదవికి కావాలి తప్ప సంక్షేమ పథకాలు వద్దని అర్థమవుతున్నదన్నారు. ప్రతిపక్షాలకు అధికారమిస్తే నిధుల కోసం ఢిల్లీ వెళ్తారని, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే అభివృద్ధి పనుల నిధులు మన దగ్గరే ఉంటాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ, రైతులు పోరాటం చేస్తే ప్రైసెస్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి, ఎన్నికల సమయం కాదండంతో ఇప్పుడొచ్చి పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని మాయమాటలు చెబుతున్నారన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం ఇలా..

ఏర్గట్లలో.. కొర్తిలో రూ.8.15కోట్లతో బీటీ రోడ్డు, బట్టాపూర్ గ్రామంలో రూ.20లక్షలతో నూతన జీపీ, బట్టాపూర్ -గోదూర్ రోడ్డుపై రూ.10లక్షలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గుమ్మిర్యాల్ గ్రామంలో గుమ్మిర్యాల్ నుంచి తాళ్లరాంపూర్ వరకు రూ.1.80 కోట్లతో రోడ్డు, గుమ్మిర్యాల్ - కొండాపూర్ రోడ్డుపై రూ.50 లక్షలతో స్లాబ్ కల్వర్టు పనులను ప్రారంభించారు. దోంచంద గ్రామంలో దోంచంద నుంచి తాళ్లరాంపూర్ వరకు రోడ్డు రెన్యువల్‌కు రూ.1.30 కోట్లతో శంకుస్థాపన, కమ్మర్‌పల్లి- తడ్‌పాకల్ మధ్య రోడ్డుపై తాళ్లరాంపూర్ వద్ద రూ.1.60కోట్లతో చేపట్టే మైనర్ బ్రిడ్జి, తాళ్లరాంపూర్ నుంచి వర్షకొండ వరకు రూ.4.45కోట్లతో రోడ్డు రెన్యువల్, తాళ్లరాంపూర్ నుంచి దోంచంద వరకు రూ.1.30కోట్లతో రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఏర్గట్లలో రూ.1.62కోట్లతో నాబాద్రు గోదాం సీసీ ప్లాట్‌ఫామ్, సీసీ రోడ్డు, ప్రహరీ నిర్మాణం, బట్టాపూర్ నుంచి గోదూర్‌కు వెళ్లేదారిలో ఏర్గట్ల వద్ద తీగల వాగుపై రూ.3.05కోట్లతో మైనర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కమ్మర్‌పల్లిలో.. ఉప్పూర్ నుంచి జగిత్యాల జిల్లా డబ్బ గ్రామం వరకు రూ.1.45 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు రెన్యువల్, ఆర్.ఆర్.నగర్‌లో కాకతీయ కాలువ వద్ద రూ.1.12 కోట్లతో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు.

ముప్కాల్‌లో.. దేంచపల్లిలో రూ.2.50 కోట్లతో కిసాన్‌నగర్ - రెంజర్ల రోడ్‌వయా దేంచపల్లి, రూ.20లక్షలతో హెల్త్ సబ్‌సెంటర్, రూ.5లక్షలతో అంగన్‌వాడీ బిల్డింగ్ , కొత్తపల్లిలో రూ.4.50 కోట్లతో కొత్తపల్లి-వన్నెల్(బీ) రోడ్డు, నాగంపేట్‌లో రూ.20లక్షలతో జీపీ భవనం, రూ.4.40 కోట్లతో బుస్సాపూర్-పెద్దవాగు రోడ్డు, రూ.2.23 కోట్లతో నాగంపేట-వెల్కటూర్ తండారోడ్డు, రూ.50లక్షలతో రెంజర్లలో స్లాబ్‌కల్వర్టు, వెంచిర్యాల్‌లో రూ.20 లక్షలతో జీపీ భవనం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఇల్లు మంజూరు చేయిస్తానని..

డబ్బులు అడిగితే ఇవ్వొద్దు

- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- బాన్సువాడలో 283మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

బాన్సువాడ, అక్టోబర్ 2: గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయిస్తామంటూ డబ్బులు అడిగితే ఎవరూ ఇవ్వొద్దని, ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లును రద్దు చేస్తానని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలోని సభాపతి సర్వగృహంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డితో కలిసి సోమవారం సాయంత్రం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ లబ్ధిదారులు శ్రమించి, కష్టపడి పనిచేసుకుంటే రెండు నెలల్లోనే ఇల్లు నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఇల్లు నమూనాను చూపిస్తూ లబ్ధిదారులకు వివరించారు. రూ.3లక్షలతో 25 ఫీట్ల పొడవు, 12 ఫీట్ల వెడల్పుతో ఇల్లు నిర్మించుకోవచ్చని, ఆరు పిల్లర్లతో నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలోని నాయకులు, ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకునే విషయంలో సహకరించాలని సూచించారు. బాన్సువాడ మండలంలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో కలిపి 283 మందికి గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను స్పీకర్ పోచారం అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో భుజంగరావ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, ఎంపీపీ దొడ్డనోరజా వెంకట్రామ్‌రెడ్డి, జడ్పీటీసీ పద్మ గోపాల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నెర్రె సర్పంహులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఆత్మ కమిటీ అధ్యక్షుడు మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

మంత్రి ఎన్నికల ఖర్చులకు చిన్నారి విరాళం

మంత్రముగ్ధుడైన వేముల

ఏర్గట్ల, అక్టోబర్ 2 : ఏర్గట్ల మండలం నాగేంద్ర నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు కృష్ణ కూతురు కృతిక రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఎన్నికల ఖర్చు కోసం తాను కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులను విరాళంగా అందజేసింది. మంత్రి ఏర్గట్ల మండలంలో సోమవారం పర్యటిస్తున్న సందర్భంగా కృతిక మంత్రికి రూ.3840 విరాళంగా అందజేసింది. చిన్నారి అభిమానానికి మంత్రి మంత్రముగ్ధుడయ్యారు. కల్మషం లేని చిన్నారి తనపై ఇంత అభిమానాన్ని చూపడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొంటూ చిన్నారి కృతికను, ఆమె సోదర కార్తీకకు మంత్రి శుభాశీస్సులు అందించారు.

వేంపల్లిలో మంత్రి వేములకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, గ్రామస్తులు

అల్లరి

ALLARI

పెద్దల మాట

నూనె చేస్తూ ఉంటేనే దీపం వెలుగుతుంది. మనం ప్రేమ చూపిస్తుంటేనే.. మనపైన ప్రేమ అనే ప్రకాశం పడుతుంది.

- మదర్ థెరిస్సా

తెలుసుకుందాం

1. విద్యుదయస్కాంతం తయారీకి దేన్ని వాడతారు? • మెత్తని ఇనుము
2. 'మోదుగుపూలు' నవలను ఎవరు రచించారు? • దాశరథి రంగాచార్య
3. ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపం ఏది? • గ్రీన్ ల్యాండ్

ఎదగాలి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Nothing

Ex : Thin

సమయం విలువ

పూర్వం హరి - గిరి అనే ఇద్దరు దోస్తులు ఉండేవాళ్లు. హరి రాజభవనంలో ఖజానాను చూసుకొనే ఉద్యోగం చేస్తుండేవాడు. గిరి మాత్రం ఏ పనీ చేయకుండా, సోమరిగా తిరిగేవాడు. ఒకరోజు గిరితో.. ''ఏదైనా పని చేసుకో వచ్చు కదా! ఊరికే ఇలా ఉంటే ఎలా?'' అని సలహా ఇచ్చాడు హరి. దానికి గిరి.. ''నాకు ఎవరూ పని ఇవ్వడం లేదు. ఎందుకంటే నేనంటే పడనివాళ్లు.. నేను చాలా బద్ధకస్తున్నని నాపై తప్పుడు ప్రచారం చేశారు!'' అని బదులిచ్చాడు. అప్పుడు హరి.. ''నేను ఎలాగూ ఖజానా చూసుకునే ఉద్యోగమే చేస్తున్నాను కదా! అక్కడి ధనాగారంలోని డబ్బును లెక్క పెట్టడానికి నీతిమంతులైన ఉద్యోగులు కావాలి. నువ్వు రేపు ఉదయాన్నే రాజ భవనానికి రా! పనికి తగ్గ ఫలితం ఉంటుంది!'' అని చెప్పాడు. గిరి ఇంటికి వెళ్లి తన భార్యతో విషయం చెప్పాడు. వెంటనే ఆమె కూడా.. ''ధనాగారంలో పని అంటే.. ఎంతో గౌరవం! నువ్వు రేపు ఉదయాన్నే వెళ్లి పనిలో చేరు!'' అని చెప్పింది.

తెల్లవారి అలస్యంగా నిద్రలేచాడు హరి. ఉద్యోగానికి వెళ్లాలని భార్య తొందరపెట్టినా.. హరి ఏమాత్రం పట్టించుకోలేదు. ''ఇప్పుడే ఎందుకు తొందర? ధనాగారం తెరవడానికి చాలా సమయం పడుతుంది. నేను భోజనం చేసి వెళ్తా! ముందైతే నాకు అన్నం పెట్టు!'' అన్నాడు. కడుపునిండా తిని, ఇంట్లోనే ఓ గంటసేపు విశ్రాంతి తీసుకున్నాడు. తర్వాత నెమ్మదిగా లేచేసరికి మధ్యాహ్నం అయింది. ఆదరాబాదరాగా రాజ భవనానికి బయల్దేరాడు. అది ఎండకాలం. దాంతో నడక వల్ల తీవ్రంగా అలసిపోయి.. మార్గమధ్యలో చెట్టు కింద ఆగి విశ్రాంతి తీసుకున్నాడు. అలసిపోయి ఉండటంతో.. వెంటనే కన్ను అంటుకుంది. నిద్ర లేచేసరికి పొద్దు వాలుతున్నట్లు గుర్తించాడు. హడావుడిగా లేచి.. మళ్లీ నడక మొదలుపెట్టాడు. తాను రాజభవనానికి చేరుకునే సరికే.. చీకటి పడే వేళయ్యింది. అప్పటికే ధనాగారంలో పనిచేసేవాళ్లంతా వెళ్లిపోయారు. హరి కూడా గిరి కోసం ఎదురు చూసీచూసీ, ధనాగారానికి తాళం వేసి వెళ్లిపోయాడు. గిరి వచ్చేసరికి మూసి ఉన్న ధనాగారం తలుపుల దగ్గర భటులు కావలి కాస్తూ కని పించారు. దాంతో చేసేది లేక చింతిస్తూ.. ఇంటి దారిపట్టాడు. తన సోమరితనం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని బాధపడ్డాడు. సమయం విలువైందని గ్రహించకుండా దోస్తు ఇచ్చిన అవకాశాన్ని కోల్పోయాడు.

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

కథ



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

జనాలాలు

శ్రీధర్‌రెడ్డి : BICYCLE, BAG



టంగ్ ట్విస్టర్స్

Green glass globes glow greenly.

విటర్ స్క్రాంబ్స్

ఎ. వల్లభ్, సిద్దిపేట

పూరింపండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరింపండి